తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్

మంగళవారం
15 అక్టోబర్ 2024

పేజీలు : 08


## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్




**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 14(జనంసాక్షి) :** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఆర్డీఓ కే సత్య పాల్ రెడ్డి లతొ కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. వారం వారం వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ శాఖ - 3, పెన్షన్లు - 4, ఇందిరమ్మ ఇళ్ల - 2, ఇతర శాఖలకు సంబంధించినవి - 2, మొత్తం 11 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై శాఖలు, మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో పెండింగ్లో ఉన్న సమస్యలు, వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్ హెచ్ఓ అప్పయ్య, డిసిఓ సర్దార్ సింగ్, డిఈఓ పాణిని, డిపిఓ దేవ్ రాజ్, డి డబ్లుఓ శిరీష, డిసిఎస్ఓ షాఫైజుల్ హుస్సేనీ, డిఎండిసి ఎస్ఓ రాంపతి, డిఏఓ సురేష్ కుమార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గానికి ఎమ్మెల్యేనే బాస్

- మచ్చలేని నాయకుడు రేవూరి ప్రకాష్ రెడ్డి
- విభజన రాజకీయాలు చేయని నాయకుడు
- మంత్రి కొండా సురేఖ సంయమనం పాటించాల్సింది
- కార్యకర్తల అందరి కృషితోనే కాంగ్రెస్ గెలుపు
- మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి



**పరకాల అక్టోబర్ 14 (జనం సాక్షి):** పరకాల అసెంబ్లీ నియోజకవర్గానికి నాయకుడు ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి అని, ఆయనకు తగిన గౌరవం కల్పించాల్సిన బాధ్యత నాయకులు ,కార్యకర్తల అందరిపై ఉందని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. సోమవారం రోజున పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల అందరి కృషితోనే పరకాలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని, అన్ని రకాలుగా అభివృద్ధిలో వెనుకబడిన పరకాలను అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చేందుకు గత పది నెలల కాలం నుండి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ధర్మారంలో జరిగిన దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపే ఫ్లెక్సీలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఫోటో పెట్టకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అనిల్ పై దాడి చేయడం బాధాకరమని దీన్ని ఖండిస్తున్నాం అని తెలిపారు. నిన్న జరిగిన సంఘటనలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కార్యకర్తలకు నచ్చ చెప్పాల్సి ఉండేదని తెలిపారు. పరకాల నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యేతో పాటు మంత్రి కొండా సురేఖ సహకారం కూడా అవసరం మిగతా 2లో..



## పద్మశాలి కులస్తుల అభివృద్ధికి 2 ఎకరాల స్థలం కేటాయిస్తాం

- ఎంపీ, ఎమ్మెల్యేల హామీ

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** పద్మశాలి కులస్తుల అభివృద్ధి కోసం 2 ఎకరాల స్థలంను కేటాయించేందుకు కృషి చేస్తామని అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి .నగేష్, సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబులు తెలిపారు. సోమవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని పద్మశాలి కమ్యూనిటీ భవనంలో నిర్వహించిన హలాయ్ బలాయి కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వృత్తులను గౌరవించి, ప్రోత్సహిస్తేనే దేశం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన వారికి ముద్ర రుణ సౌకర్యాలు కల్పిస్తామని సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు తెలిపారు. బి.ఆర్. ఎస్ నాయకులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ హా లాయి బలాయి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషమని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు రాజమౌళి, నాయకులు సామల రాజయ్య, కొంగ సత్యనారాయణ, సిద్ధం చంద్రయ్య, మామిడాల తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో రోల్ క్లారిటీ ఉండాలి

- డోర్నకల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 14 (జనం సాక్షి):** ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి కేసులు నమోదు చేసి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు ఆదేశించారు. డోర్నకల్ పోలీస్ స్టేషన్ పనితీరు ను పరిశీలించేందుకు ఆకస్మికంగా సందర్శించిన అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, పలు కేసులలో సీజ్ చేయబడిన వాహనాలు పరిశీలించారు. పోలీస్ సిబ్బంది యూనిఫామ్, నీట్ టర్న్ అవుట్, కిట్ ఆర్టికల్స్ పరిశీలించారు. పోలీస్ రిసెప్షన్ సెంటర్ లోని మహిళా కానిస్టేబుల్ (రెసిప్షనిస్ట్ ) రికార్డులు తనిఖీ చేశారు. మహిళా సహాయక కేంద్రం రికార్డ్స్ పరిశీలించారు, సీసీ కెమెరాలు పని తీరు అడిగి తెలుసుకున్నారు, ఇ-కాప్స్ రైటర్ రూమ్ లో విధులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో రోల్ క్లారిటీ వుండాలని, పోలీస్ స్టేషన్లకు వచ్చే అర్జీల విచారణ కోసం అప్పగించే భాధ్యతలను పోలీస్ అధికారులకు సీరియస్‌గా తీసుకొని విచారణ చేపట్టాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని అన్నారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. ప్రతి కేసులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచాలని, సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా నియంత్రించేందుకు రాత్రి గస్తీ, పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు ఇటీవల వచ్చిన ఫిర్యాదులపై చేపట్టిన విచారణ నివేదికలను, రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24x7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. మిగతా 2లో..

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

● ఎమ్మెల్యే రామారావు పటేల్

ఖైంసా అక్టోబర్ 14 (జనంసాక్షి) : సోయా కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. సోమవారం ముధోల్ మండలంలోని బోరేగం,తానూర్ మండల కేంద్రంలో సోయా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. ముధోల్ మండలం లో 15 వేల ఎకరాల్లో, తానూర్ మండలంలో 18 వేల ఎకరాల్లో రైతులు సోయా పంటను సాగు చేశారని,మార్కెట్లో ధర లేకపోవడంతోనే వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి కొనుగోలు ప్రారంభించినట్లు తెలిపారు. క్వింటాలకు రూ. 4892 మద్దతు ధర ఉందని 12 శాతం తేమ తో తమ పంటను తీసుకువచ్చి అమ్మాలన్నారు. ప్రభుత్వం ఎకరానికి కేవలం 6క్వింటాళ్ళు మాత్రమే కొనుగోలు చేయడంతో రైతులు సమస్యను తెలియజేయగా ఎకరానికి 10క్వింటాళ్లు కొనుగోలు చేసే విధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ డైరెక్టర్ చరణ్, మార్క్ ఫైడ్ ఎం.ప్రవీణ్ రెడ్డి, పిఏ సి ఎస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, నారాయణరావు పటేల్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సాయిరాం, నాగనాథ్ పటేల్,పీఏసీఎస్ డైరెక్టర్ భీమన్న, గోవింద్ రావు,గంగాధర్,ఆమోల్,పీఏసీఎస్ సీఈఓ భూమయ్య,ముధోల్ ఎక్స్ జడ్పీటీసీ నర్సా గౌడ్, ఏడిఏలు, ఏవో, ఏఈఓ, ఎఈ ఓ లు అలాగే పీఏసీఎస్ స్టాఫ్, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.





## బాధ్యతలు స్వీకరించిన ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్

నస్పూర్, అక్టోబర్ 14, (జనం సాక్షి): శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ అండ్ పిసి కార్యాలయంలో సోమవారం నూతన ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ గా జక్కారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన మురళీమోహన్ బదిలీపై భూపాలపల్లి ఏరియా కు వెళ్లారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇద్దరు సెక్యూరిటీ ఆఫీసర్లను పర్మనెంట్,ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి మాట్లాడుతూ సింగరేణి ఆస్తుల పరిరక్షణలో సెక్యూరిటీ గార్డుల పాత్ర కీలకమైనదని,సింగరేణి ఆస్తుల రక్షణే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్పెక్టర్ లు పోగుల స్వామి,రామిరెడ్డి, జూనియర్ ఇన్స్పెక్టర్ సిర్ర రాజయ్య,జమ్మేదార్ లు కనకయ్య,రామ్ చందర్,నాగ మల్లేష్, కళ్యాణ్, గుర్తింపు సంఘం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా,పిట్ సెక్రటరీ ఆడెపు మల్లికార్జున్, మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో రోల్ క్లారిటీ ఉండాలి

మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి కావున ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. చివరిగా ఎస్పీ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతి రావు, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు,డోర్నకల్ సీఐ రాజేష్, ఎస్.ఐ వంశీధర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవన్ స్థలంలో దందాలను ఆపించండి

బెల్లంపల్లి, అక్టోబర్ 14, (జనంసాక్షి) : బెల్లంపల్లి పట్టణంలోని కొత్త అంబేద్కర్ భవన్ స్థలంలో చేస్తున్న దందాలను ఆపి వేయించాలని తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందజేశారు. కొత్త అంబేద్కర్ భవన్ స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక, కంకర బిజినెస్ చేస్తున్నారని, అలా బిజినెస్ చేస్తున్న వ్యాపారులపైన చట్టరీత్య చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. వెంటనే అక్కడి నుంచి ఇసుక, కంకరను తీసివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు కుంభాల రాజేష్, ప్రధాన కార్యదర్శి రత్నం ఐలయ్య, ఉపాధ్యక్షుడు కుష్ణపల్లి రాజలింగు, కార్యదర్శి గొడిసెల చంద్రమౌళి, ప్రచార కార్యదర్శులు గోగర్ల శేఖర్, జంజర్ల రవిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గానికి ఎమ్మెల్యేనే బాస్

అన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్న కార్యకర్తలను కొత్త ,పాత అనే తేడా లేకుండా అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారని కార్యకర్తలను విభజించే వ్యక్తి కాదు అని తెలిపారు. ధర్మారం ఘటనను కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరుగా చూడొద్దని ఆయన కోరారు. రాజకీయ జీవితంలో రేవూరి ప్రకాష్ రెడ్డిది మచ్చలేని చరిత్ర అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపులో ప్రతి కార్యకర్త కృషి ఉందని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన పది నెలల కాలంలో ఏనాడూ రేవూరి , కొండ , ఇనగాల వర్గమని ఎప్పుడు చూడని నాయకుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొలుగురి భిక్షపతి తో పాటు నడికూడ మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఒంటేరు సారయ్య, పంచగిరి జయమ్మ, మడికొండ సంపత్, పోరండ్ల సంతోష్, మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాల గోనాద్, సోదా అనిత రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు మడికొండ శ్రీనివాస్, నల్లెల అనిల్ కుమార్, మహిళా కమిటీ సభ్యులు లక్కం వసంత,గొట్టె రమేష్,సూదమల్ల కిషోర్, ఒంటేరు శ్రవణ్,పోరండ్ల వేణు,ఆలేటి రాజు, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతి బాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేయాలి

● తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్..

భీమదేవరపల్లి అక్టోబర్ 14(జనం సాక్షి) : వరంగల్ జిల్లాలోని దేశాయిపేటలో మహాత్మా జ్యోతి బాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన గుర్తుతెలియని దుండగులను వెంటనే అరెస్టు చేసి చట్టరీత్యా శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో సోమవారం ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతి బాపూలే సావిత్రిబాయి పూలే అణగారిన బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం శ్రమించిన జ్యోతి బాపూలే వారి సతీమణి సావిత్రిబాయి,పూలేకు చదువు నేర్పి ఆమె ద్వారా అణగారిన వర్గాల పిల్లల కోసం అనేక పాఠశాలలు ఏర్పాటు చేసి వారికి విద్యాబోధ అందించడం జరిగింది. జ్యోతిబాపూలే సామాజిక సేవా రంగాలలో పనిచేసిన మహోన్నతమైన వ్యక్తి అటువంటి మహనీయుని విగ్రహాన్ని ధ్వంసం చేయడం చాలా బాధాకరం,అని అన్నారు. హింసలకు అన్యాయాలకు గురవుతున్న, ప్రాణాలు కోల్పోతున్న శూద్ర, అతిశూద్రుల కోసం వారి బాగోగుల కోసం పూలే తన జీవితాంతం తపన చెందేవారు. పూలే ఏ పని చేసినా పేరు ప్రతిష్టల కోసం ఆశించలేదు ఆలోచన అంతా భూమి మీద ఉన్న మనిషి మనిషికి మధ్య ఉన్న సంబంధం గురించి మానవతా విలువలు మంటగలిపే శూద్ర,అతిశూద్రులను హింసిస్తున్న వారితో ఆయన రాజీలేని పోరాటం జరిపారు. జ్యోతిబాపూలే సామాజిక పోరాటాలతో ఆనాటి సమస్యలకు సంబంధించిన సాహిత్యాన్ని కూడా రచించడంలో ఎంతో కృషి చేశారు. దేశ మూలవాసులను చైతన్య పరచటానికి సామాజికంగా జరుగుతున్న అన్యాయాలను అవమానాలను ఎదుర్కొంటున్న విద్యా రంగంలో విద్యకు సంబంధించిన కొన్ని విషయాలను హేతుబద్ధంగా పరిశీలించి సామాజిక రంగంలో మేధావుల, విద్యావంతుల అభిప్రాయాలను సేకరించి విద్యా రంగంలో కొన్ని మార్పులు చేర్పులు తీసుకురావడం కోసం 1882లో సర్ విలియం హంటర్ చే ఒక కమిటీ నియమించటం జరిగింది. భారతదేశ నలుమూలల చదవడానికి శూద్రులకు సావిత్రిబాయి పూలే పాఠశాల ఏర్పాటుచేసి చదువులు చెప్పించిన ఘనత జ్యోతి బాబు పూలేకు దక్కుతుంది అన్నారు. మహనీయుల విగ్రహాలకు చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటికి భద్రత కల్పించే విధంగా ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకొని విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాము బహుజనుల ఆలోచన అవగాహనలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురాగలరు. సామాన్యులను, రైతులను, వ్యవసాయ కూలీలను బానిస బతుకుల నుంచి విముక్తి చేయాలనే సంకల్పంతో మహాత్మా జ్యోతిబాపూలే గులాంగిరి అనే గ్రంధాన్ని రచించారు. పూలే రచనల్లో గులాంగిరి తలమానికమైనది. పూలే సత్యశోధక సమాజం యొక్క జనహిత కార్యక్రమాలను ప్రచారం కారణంగా శూద్ర ,అతిశూద్ర కులాల్లో చైతన్యం విరిసింది. కార్మిక కర్షకుల పరిషత్ లో హక్కుల సాధన కోసం పోరాటం చేసిన హంటర్ కమిషన్ కు వినతిపత్రం ఇచ్చారు ,విద్యా విధానం అంటే ఏమిటి దాని స్వరూప స్వభావం ఎలా ఉండాలి అనే విషయాల మీద పూలే ఆలోచనలు అభిప్రాయాలకు ఒక ప్రత్యేకత ఉండేది ఇంతటి ప్రజాసేవ ప్రజల కోసం అలు పేరుగని పోరాటం చేసి అంటరాని కులాల కోసం బావిని తవ్వి వారికి బావిలో నీటిని తోడుకొనే విధంగా అవకాశం కల్పించిన చరిత్ర ఉన్నది కాబట్టి ఇటువంటి మహనీయుని విగ్రహాన్ని ధ్వంసం చేయడం పూర్తిగా ఖండిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ,మాదుగుల సంపత్ కుమార్ ,ఎర్ర కార్తీక్, వేముల జగదీష్ ,సిద్ధమల్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దండుగులను కఠినంగా శిక్షించాలి

● బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్



మహదేవపూర్ అక్టోబర్ 14 (జనంసాక్షి) : వరంగల్ దేశాయిపేట లోని మెయిన్ రోడ్డు వద్ద ఉన్న మహనీయుడు జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను పోలీస్ ఉన్నత అధికారులు గుర్తించి కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తమ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం రాత్రి మద్యం మత్తులో కొంతమంది దుండగులు జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసి తలను తీసివేసినారు. ఈ సంఘటనలో నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలి. మహనీయుల విగ్రహాలు ఉన్న అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీసు నిఘా ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలలు, మన ఊరు - మన బడి, అంగన్వాడీ కేంద్రాల పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 14 (జనం సాక్షి):** జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలలు, మన ఊరు - మన బడి, పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు, జిల్లా కలెక్టర్, సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే గుర్తించబడి కొనసాగుతున్న పాఠశాలల అభివృద్ధి పనులు, (438) అమ్మ ఆదర్శ పాఠశాలల, త్రాగు నీరు, సరఫరా, టాయిలెట్స్ , విద్యుత్ సరఫరా, మైనర్ రిపేర్స్ , బాలికలకు ప్రత్యేక టాయిలెట్స్, పనులు, (315) మన ఊరు - మన బడి, క్రింద కిచెన్ షెడ్, కాంపౌండ్ వాల్స్ నిర్మాణం, పెయింటింగ్స్, గ్రీన్ చాక్ బోర్డు, టేబుల్స్, అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి తదితర పనులలో పెండింగ్ ఉంటే వెంటనే పూర్తి చేయాలని, సంబంధిత పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్, టీజీ డబ్ల్యూఐసి, శాఖలను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాఠశాల అభివృద్ధి, అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి, పనులను పూర్తి చేసి విద్యార్థిని, విద్యార్థులకు హ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించడం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో (ఇన్చార్జి) డిఈఓ శ్రీరాములు, ఈఈ పంచాయతీరాజ్, విద్యాసాగర్, ఈఈ ఆర్ అండ్ బి, భీమ్లా నాయక్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్, వీరభద్రం, ఈఈ టీజీ డబ్ల్యూఐసి, నరేందర్, సిపిఓ సుబ్బారావు, వెల్ఫేర్ ఆఫీసర్ వరలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ



**దస్తురాబాద్ అక్టోబర్ 14 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని కొమురంభీమ్ చౌరస్తా సమీపంలో వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ శంకర్. వాహన దారులు అందరు వాహన పత్రాలని కలిగి ఉండాలని మరియు సరైన నంబర్ ప్లేట్ కూడా ఉండాలని, వాహనంపై ఎటువంటి చలాన్లు ఉండకూడదని తెలిపారు. ద్విచక్ర వాహనం, ఆటో రిక్షా వాహనం, ట్రాక్టర్లు మరియు కార్లు మైనర్ డ్రైవింగ్ చేయడానికి అనుమతించబడదు, ఒక వేళ నిబంధనలను ఉల్లంగిస్తే వాహనాల యజమానులకు కఠినమైన శిక్ష తప్పదు అని తెలిపారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను ఎప్పుడు వెంట తీసుకుని వెళ్లాలని, తప్పకుండ ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించాలని కోరారు. తగిన పత్రాలు లేని వాహనానికి చలానా వేసినట్లు ఎస్ ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## కంది వెంకటమ్మ దశ దిన కర్మ

- హాజరైన ముద్దసాని సత్యనారాయణ రెడ్డి

**చెన్నారావుపేట (జనంసాక్షి) :** మండల కేంద్రానికి చెందిన కంది రాజిరెడ్డి భార్య కంది వెంకటమ్మ దశదిన కర్మకు హాజరైన చెన్నారావుపేట సహకార సంఘం చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి. ఈ కార్యక్రమంలో కుమారులు కంది అశోక్ రెడ్డి, కంది శ్రీనివాసరెడ్డి, కూతురు అల్లుడు ఉట్ల ఇందిరా రాంరెడ్డి, మనుమండ్లు మనమరాల్లు తదితరులు పాల్గొన్నారు.

## బిల్ట్ జేఏసీ నాయకులు పూర్తి వివరణ ఇవ్వాలి

**మంగపేట అక్టోబర్14(జనంసాక్షి) :** బిల్ట్ కార్మికులకు రావాల్సిన జీతాలు,గ్రాడ్యువిటి విషయంలో పూర్తి వివరణ ఇవ్వాలని బిల్ట్ కార్మికులు డిమాండ్ చేశారు.సోమవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.నిన్నటి వరకు కార్మికులకు అన్యాయం చెయ్యలేదని చెప్పిన బిల్ట్ జేఏసీ నాయకులు ఎన్సీఎల్టీ కోర్టు మమ్ములను మోసం చేసిందని ఎందుకు అంటున్నారాని ఆరోపించారు.సుమారు 650 మంది కార్మికుల తరుపున మిమ్ములను నాయకులుగా ఎన్నుకుని యాజమాన్యంతో మాట్లాడమని పంపితే బిల్ట్ మేనేజ్ మెంట్ ఇచ్చిన ముడుపులకు ఆశపడి 650 మంది.కార్మికుల కుటుంబాలను రోడ్డున పడేసి ఇప్పుడు ఏమి తెలియని అమాయకులాగా కోర్టు మోసం చేసిందని చెప్పడానికి సిగ్గు ఉండాలని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.కోర్టులో కేసు వేసి మళ్ళీ లాయర్ లకు చెప్పకుండానే కేసును విరమించుకుని కార్మికులకు అన్యాయం చేశారని ఆరోపించారు.ఇంత అన్యాయం జరిగిందని తెలిసినా కార్మికుల సమక్షంలోకి ఎందుకు వచ్చి చెప్పడంలేదు మీరు డబ్బులు తీసుకుని కార్మికులను మోసం చేసిన విషయం మేము చెప్పకున్నప్రజలందరికి తెలిసిపోయింది.ఎన్ని ముడుపులు తీసుకుని కార్మికులను మోసం చేశారో మీ తోటి నాయకులే చెప్పుతున్నారని బాధిత కార్మికులు విమర్శించారు. జేఏసీలోని కేవలం కొంత మంది మాత్రమే కార్మికులను మోసం చేశారని మిగిలిన వారికి ఏం సంబంధం లేదని ఆరోపించారు.కార్మికులకు అన్యాయం జరిగిందని ఒప్పుకుంటే కార్మికులతో కలిసి ఎన్సీఎల్టీ కోర్టును నిలదీసేందుకు ముందుకు రావాలని కోర్టు ఏవిధంగా మోసం చేసిందో కార్మికులకు వివరించి చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బిల్ట్ కర్మాగారాన్ని కొనుగోలు చేసే యాజమాన్యం కార్మికుల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై స్థానిక మంత్రి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి మాకు న్యాయం చేయాలి లేని పక్షంలో కార్మికులందరం కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కార్మికులు తెలిపారు.ఈ సమావేశంలో పంజాల సత్యనారాయణ,బత్తుల వెంకటనారాయణ,గూడ యాదగిరి, గుల్లగట్టు విజయరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం, భద్రతనే ముఖ్యం

- అంగన్వాడీ టీచర్ పుష్పలత
- గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యపు వైఖరి వీడాలి



**మంగపేట అక్టోబర్14 (జనంసాక్షి) :** తన అంగన్వాడి సెంటర్ లోని పిల్లల ఆరోగ్యం,భద్రతనే నాకు ముఖ్యమని మండలంలోని చెరుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడి ఫస్ట్ సెంటర్ టీచర్ ముత్తినేని పుష్పలత అన్నారు.తన అంగన్వాడి సెంటర్ చుట్టూ పిచ్చి చెట్లతో,ముళ్ళపొదలతో అల్లుకపోవడం జరిగింది అని వాటి వలన పిల్లల తరగతి గదిలోకి నిత్యం దోమలు, పాములు,ఇతరత్రా కీటకాలు చేరుతున్నాయని వాటి వలన పిల్లలకు నిత్యం అనారోగ్య సమస్యలు వస్తున్నాయని వెంటనే అంగన్వాడి సెంటర్ చుట్టూ ఉన్న చెట్లను, ముళ్ళపొదలను తొలగించాలని పలుమార్లు గ్రామపంచాయతీ కార్యదర్శి కి తెలిపిన వారు కనీసం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తపరిచారు. పలుమార్లు గ్రామపంచాయతీ కార్యదర్శి చెప్పిన ఫలితం కనిపించకపోవడంతో సోమవారం తానే స్వయంగా తన సొంత ఖర్చులతో ట్రాక్టర్ ను పెట్టి అంగన్వాడి చుట్టూ ఉన్న చెట్లను,ముళ్ళ పొదలను తొలగించినట్లు పుష్పలత తెలిపారు. ఇప్పటికైనా అధికారులు సకాలంలో స్పందించి విద్యార్థులు చదువుకునే అంగన్వాడి సెంటర్లలో అలాగే పాఠశాలల ఆవరణంలో ముళ్ళ పొదలను,పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని వారు కోరారు.

## జర్నలిస్టుకు రేవూరి నివాళి



**పరకాల అక్టోబర్ 14 (జనం సాక్షి):** హనుమకొండ ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్ట్ నాయకపు సుభాష్ అకాల మరణం చెందగా సోమవారం రోజున పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# వాహన మరమ్మతులలో జాప్యాన్ని నివారించండి

- నగర మేయర్ గుండు సుధారాణి
- ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులతో సమీక్ష



**వరంగల్ ఎంజీఎం అక్టోబర్ 14 (జనంసాక్షి):** పారిశుధ్య వాహన మరమ్మత్తులలో జాప్యాన్ని నివారించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్లలో పారిశుధ్య వాహన మరమ్మత్తులు, పెండింగ్, వాటి స్థితిగతులపై ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులతో మేయర్ సమీక్షించి పటిష్టంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వాహన మరమ్మతులలో జాప్యం వల్ల నగరం లోని చెత్త తరలింపులో ఆటంకం ఏర్పడే అవకాశం ఉన్నందున, రిపేర్ కోసం షెడ్డు కు వచ్చే వాహనాలను ఎప్పటికప్పుడు రిపేర్ అయ్యేలా శానిటేషన్, ఇంజనీరింగ్ అధికారులు సమష్టిగా పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని వాహనాల పీరియాడిక్ సర్వీసింగ్ దశలవారీగా నిర్వహించి మంచి కండిషన్లో ఉండేలా చూడాలని ఆదేశించారు. వాహనాల మరమ్మతుల టెండర్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ.లు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సిఎం హెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి, ఎం హెచ్ ఓ రాజేష్, ఈ.ఈ లు నరేందర్, సంతోష్ బాబు, డీఈ లు కార్తీక్ రెడ్డి, రాజ్కుమర్, రంగారావు, సారంగం, ఐటి మేనేజర్ రమేష్, ఏ ఈ లు తదితరులు పాల్గొన్నారు

## గీత కార్మికులకు పరికరాలు పంపిణీ

**భైంసా అక్టోబర్ 14 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్మి కుల ప్రాణరక్షణకు అందిస్తున్న కాటమయ్య రక్షణ కవచాలను లోకేశ్వరం మండలంలోని అయ గ్రామాల కల్లుగీత కార్మికులకు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే లోకేశ్వర్ మండల కేంద్రంలో రైతు వేదికలో బీసీ వెల్ఫేర్, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆర్జీలను సకాలంలో పరిష్కరించండి

- బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే



**వరంగల్ ఎంజీఎం అక్టోబర్ 14 (జనంసాక్షి):** ప్రజావాణి ఆర్జీలను సకాలంలో పరిష్కరించాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయం కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమీషనర్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. మొత్తం గా 56 వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇప్పటివరకు నిర్వహించిన అన్ని విభాగాల ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, పెండింగ్, లపై సమీక్షించి ఆయా శాఖలు పెండింగ్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఎస్ ఈ లు ప్రవీణ్, చంద్ర రాజయ్య సి ఎం హెచ్ ఓ డా. రాజిరెడ్డి, సి హెచ్ ఓ. రాజేశ్, హెచ్ ఓ రమేష్ డి ఎఫ్ ఓ శంకర్ లింగం టి పి ఆర్ ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్ ఇన్చార్జి సి పి రవీంద్ర డిప్యూటీ కమిషనర్ లు కృష్ణా రెడ్డి ప్రసన్న రాణి టి ఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# రిపోర్టర్ సుభాష్ గౌడ్ మృతికి సంతాపం తెలియజేసిన ఎమ్మెల్యే నాయిని




**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 14 (జనం సాక్షి)** భీమరం గ్రామానికి చెందిన హనుమకొండ జిల్లా సీనియర్ రిపోర్టర్ నాయకపు సుభాష్ గౌడ్ గుండెపోటుతో సోమవారం మరణించడం పట్ల వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సుభాష్ పార్థివ దేనికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.సుభాష్ గౌడ్ అందించిన సేవలు మరువలేనివి,మంచి మనసున్న మిత్రుడిని కోల్పోవడం చాలా బాధాకరం తన ఆత్మకు శాంతి కలగాలని ఎమ్మెల్యే కోరుకున్నారు.

## కోటగుళ్లు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



**రేగొండ,(గణపురం)అక్టోబర్14(జనం సాక్షి)**కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు సోమవారం గణపురం వాస్తవ్యులు హైదరాబాదులో నివాసం ఉంటున్న హెచ్ఎండిఏ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దేవల్ల వనజ, గురువయ్య దంపతులు, అదేవిధంగా గణపురం మండల కేంద్రానికి చెందిన శామంతుల విజయలక్ష్మి, వీరన్న టీచర్ దంపతులు దాన బస్తాలను అందజేశారు. మొదట స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## ప్రజల పిర్యాదులు పరిష్కరించాలి : ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి, అక్టోబర్ 14, (జనం సాక్షి)** పోలీసులు సత్వరంగా ప్రజల సమస్యలు పరిష్కరిం చాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 12 మంది ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబధిత ఎస్ఐ సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి, సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.

# గిరిజన మత్స్య సంఘాలు ఆర్థికంగా బలపడాలి ఐటీడీఏ పీసా కో- ఆర్డినేటర్ ప్రభాకర్



**మంగపేట అక్టోబర్14 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులు ఆర్థికంగా బలపడడం కొరకు వారికి వంద శాతం రాయితీ తో ఉచితంగా చేపల పంపిణీని అందించడం కొరకు మండ లంలో 73 చెరువులు ఉండగా అందులో 16 గిరిజన మత్స్య సంఘాలు ఉండగా వారికి ములుగు జిల్లా మత్సశాఖ ఆధ్వర్యంలో సోమవారం 8 లక్షల 26 వేల 500 వందల చేప పిల్లలను గిరిజన మత్స్య సంఘాలకు ఉచితంగా అందించినట్లు ఐటీడీఏ పిసా కో- ఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ తెలిపారు.అందులో రవ్వ,బొచ్చ,బంగారుతీగ వంటి మూడు రకాల చాప పిల్లలును అందజేయడం జరిగిందని అలాగే గిరిజనులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదగాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో రమేష్ (ఎఫ్ఎఫ్ఓ) జిల్లా మత్స్యశాఖ ,వివిధ గ్రామాలకు చెందిన గిరిజన మత్స్య సంఘాల అధ్యక్షులు,కబ్బాక శ్రావణ్,కల్తీ అశోక్, తిరుపతి,మడి శోభన్,25 గ్రామపంచా యతీల పీసా మొబిలైజర్లు, పిసా కమిటీ ములుగు జిల్లా అధ్యక్షుడు డబ్బుల ముత్యాల రావు,పీసా కమిటీ మండల అధ్యక్షుడు జోగ నరసింహారావు,మత్స్య శాఖ సిబ్బంది మౌనిక, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దుర్గా మాత నిమజ్జనం

**బెల్లంపల్లి, అక్టోబర్ 14, (జనంసాక్షి )**బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం రాత్రి దుర్గామాత నిమజ్జనం అంగరంగ వైభవంగా జరిగింది. బెల్లంపల్లి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ కొబ్బరికాయ కొట్టి నిమజ్జన శోభ యాత్రను ప్రారంభించారు. ఈశోభాయాత్రలో కేరళ నుంచి కేరళ వాయిద్యాలు, తమిళనాడు నుంచి తయ్యం అనే వేషధారణలతో దేవతమూర్తుల అలంకరణ, పెద్దబూద కళాకారులచే కోలాటం, పాత బెల్లంపల్లి సోదరులచే చిరుతల రామాయణం, మహారాష్ట్ర నుంచి బ్యాండు, కాసిపేట మండలం నుంచి డీజే సౌండ్ సిస్టంలతో ఈ ఊరేగింపు వాసవి దేవాలయం నుంచి ప్రధాన రహదారి గుండా బెల్లంపల్లి మెయిన్ బజార్ లోని ఐదు బజార్లు తిరుగుతూ గాంధీ చౌరస్తా నుంచి బాబు క్యాంపు మీదుగా వెళ్తూ వాసవి దేవాలయం వద్ద ముగించారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వాసవి సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తాడి చర్లలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చెయ్యాలి



**మాల్హర్, అక్టోబర్ 14(జనంసాక్షి)** మండల కేంద్రమైన తాడిచర్ల లో పోలీస్ స్టేషన్ ప్రారంభించాలని ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ, కాటారం డి ఎస్ పి, సిఐ, జిల్లా అధికారులను అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం అని ఎమ్మార్పిస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహ లరావు మండల కేంద్రమైన తాడిచర్ల పారిశ్రామికంగా ముంద డుగులు వేస్తున్న తరుణంలో మండలంలో మండల కేంద్రంగా తాడిచర్ల ఉన్నతరణంలో మండలంలో మేజర్ గ్రామపంచాయతీ గా పిలువబడుతున్న తాడిచెర్లలో ఎమ్మార్వో ఆఫీస్,ఎంపీడీవో ఆఫీస్, జూనియర్ కళాశాల,ప్రభుత్వ దావకాన అన్ని రంగాల్లో పారిశ్రామికంగా ఇవ్వబడుతున్న తాడిచెర్లలో చాలా సమస్యలు ఎక్కువగా ఉంటాయి. జిల్లా ఉన్నత అధికారులు ఆలోచించి మలహార్ రావు మండల కేంద్రమైన తాడిచెర్లలో పోలీస్ స్టేషన్ ప్రారం భించాలని ఎమ్మార్పీఎస్ మలహార్ రావు మండల అధ్యక్షులు, జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కోశా ధికారి తాం డ్ర దినేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ యూత్ నాయకులు ఖమ్మంపల్లి సందీప్ మాదిగ,ఇందారపు సమ్మయ్య మాదిగ,ఇందారపు అరుణ్ మాదిగ మాదిగ విద్యార్థి విభాగం ఎమ్మెస్ ఎఫ్ నాయకులు అధ్య క్షులు ఇందారపు సిద్దు,ఇందారపు రఘువరన్,మోత దీక్షిత్ కేసారపు అరుణ్, ఇందారపు చరణ్,ఇందారపు అభి,ఇందారపు హేమంత్, తాండ్ర దవిజయ్,ఇందారపుశివ,తాండ్ర అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ తల్లికి పూసల సంఘం తరపున సారె సమర్పణ



**జనగామ ప్రతినిధి, అక్టోబర్ 14(జనంసాక్షి ):** జిల్లా కేంద్రంలో ఈ నెల 15 16 17 తేదీలలో జరిగే దుర్గాభవాని ఉత్సవాల సందర్భంగా,ఎల్లమ్మ తల్లికి దుర్గమ్మ తల్లికి సారెను జిల్లా పూసల సంఘం ఆధ్వర్యంలో సమర్పించారు.శుభకార్యం జరిగేటప్పుడు గానీ మంగళకరమైన వస్తువులు అంటే పసుపు, కుంకుమ, గంధం, గాజులు, నల్లపూసలు, ముత్యాలు పవుడాలు, బొట్టు, కాటుక, పూలు చీరలు, తొలి కానుకగా పూసల సమాజం తరఫున అందించడమైనది. అనాదిగా గ్రామీణ వ్యవస్థలో సౌందర్య సాధనాలు సౌభాగ్యమైన వస్తువులన్నీ కూడా సమాజానికి చేరువ చేసేవారు పూసలవారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు దేవతల కార్యక్రమాల్లో గాని మనుషుల శుభకార్యాల్లో గాని వీరి వస్తువులే ప్రధానంగా ముందుంటాయి అందుకే అమ్మవారిలకి తొలి కానుకగా పూసలభవనం నుంచి ఊరేగింపుగా బయలుదేరి సారే చీరను అలాగె ఎల్లమ్మ తల్లికి అమ్మవారికి కల్యాణ వస్తువులు ఘనంగా సమర్పించారు. దేవాలయ కమిటీ సమాజంలో ప్రధాన వృత్తి కులాల వారిని కలుపుకొని కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, పూసల మహిళా తల్లులు మరియు పన్నీరు సత్యం, రాష్ట్ర నాయకులు, చిన్నిపల్లి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షుడు,జిల్లా ప్రధాన కార్యదర్శి పన్నీరు భాను చందర్, నాగిశెట్టి శ్రీనివాస్ అడిషనల్ జిల్లా జనరల్ సెక్రెటరీ, తుపాకుల బాల నారాయణ జిల్లా సంచారజాతుల సంఘం అధ్యక్షుడు, పూసల హౌసింగ్ మ్యాక్స్ కోశాధికారి పగిడిపల్లి చంద్రమౌళి, పగిడిపల్లి శ్రీనివాస్, పన్నీరు రవీందర్ రిటైర్డ్ ఎస్ ఐ, పన్నీరు నాగేష్, పన్నీరు శ్రీనివాస్, బోశెట్టి కుమార్, పగిడిపల్లి పన్నీర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన చైర్ పర్సన్



**బెల్లంపల్లి, అక్టోబర్ 14, (జనంసాక్షి )**బెల్లంపల్లి పట్టణం 13వ వార్డు లో సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు 13వ వార్డులో సీసీ రోడ్డు పనుల కోసం మూడు లక్షల రూపాయల నిధులు మంజూరు కావడంతో పనులు ప్రారంభించినట్లు చైర్ పర్సన్ తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పట్టణాల్లో మౌళిక సదుపాయాలు కల్పించడంలో ముందుందని అన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి కృషితో బెల్లంపల్లి పట్టణాన్ని అతి సుందరంగా నిర్మించుకుందామని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, 13వ వార్డు కౌన్సిలర్ డీఈ సాయి, టీఓ అశ్రీత్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచంలో అత్యధిక సభ్యత్వం కల్గిన పార్టీ భాజాపా మహేశ్వరెడ్డి



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్14,జనంసాక్షి,,** ప్రపంచంలో నే అత్యధిక సభ్యత్వ నమోదు కల్గిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెఎల్పీ నేత మహేశ్వరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావ్ లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా20లక్షలకు పైగా సభ్యత్వ నమోదు జరిగిందని,జాతీయ పార్టీ పిలుపు మేరకు50లక్షల సభ్యత్వ నమోదు టార్గెట్ పూర్తి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మేనిఫెస్టో ను గాలికి వదిలేసి అక్రమంగా సంపాదించాలని హైడ్రా,మూసినది పేరుతో పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, పేదల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందని తెలిపారు.ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు అంజుకుమార్ రెడ్డి, నాయకులు అయ్యన్నగారి భూమయ్య, రావులరాంనాథ్,ఒడిసెలఅర్జున్, చందు,తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలిఎంఎల్ఏలి

**బోథ్ అక్టోబర్ 14(జనంసాక్షి)**రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని బోథ్ ఎంఎల్ఏ జాదవ్ అనిల్ అన్నారు.సోమవారం మండలం లోని కౌట(బి) గ్రామములో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యం లో ప్రభుత్వ పాఠశాలల్లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎంఎల్ఏ జాదవ్ అనిల్ హాజరు అయ్యి శిబిరాన్ని ప్రారంభించారు..రక్తదానం చేసిన వారికి పండ్లు రసాలు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని యువత ఇలాంటి శిబిరాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అని అన్నారు.యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు అని మత్తు,గంజాయి తదితర వాటికి దూరంగా ఉండాలి సూచించారు.గ్రామాల అభివృద్ధికి యువతానే ముందుండి నడవాలని మునుముందు యువత మరెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టాలని వాటి ఏర్పా టుకు ఏ అవసరం వచ్చినా నన్ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఎస్ఐలు ప్రవీణ్,మధు కృష్ణ, డాక్టర్లు నవీన్ రెడ్డి, సంధ్య ప్రసాద్,నాయకులు సురేందర్, , సజాన్ గ్రామ వి.డి.సి సభ్యులు,యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అపరిశుభ్రంగా పరకాల గ్రంథాలయం



**పరకాల అక్టోబర్ 14 (జనం సాక్షి) :-** హన్మకొండ జిల్లా పరకాల శాఖా గ్రంథాలయం పాములు , పిల్లు లకు అవాసంగా మారి అక్కడ వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పాఠకులకు దిన దిన గండంగా పరిస్థితి దాపురించింది. రోజూ భయాం దోళనకు గురి అవుతూ ప్రిపేర్ అవుతున్నారు. ప్రతీ రోజు గ్రంథ పాలకుడు రాజేంద్రప్రసాద్ కు చెప్పినా కానీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ అభ్యర్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అభ్యర్థులు ఆవేదన చెందుతున్నారు. గ్రంథ పాలకుడు వచ్చేదే వారానికి రెండు రోజులు అందులో ఆయారం గాయారం అన్నట్టు ఉంటది ఆయన వ్యవహారం. ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే , జిల్లా కలెక్టర్ పరకాల లైబ్రరీలో సమస్యలు పరిష్కరించాలని , నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్న లైబ్రేరియన్ పై చర్యలు తీసుకోవాలని వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పాఠకులు కోరుతున్నారు.

# రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి, అక్టోబర్ 14 (జనం సాక్షి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో గల ఔత్సహిక ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిల్మ్ లకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి లో పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే, పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21న వారోత్సవాలు నిర్వహించబడుతాయని ఈ పోటీలకు విద్యార్థులతో పాటు, యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, షార్ట్ ఫిల్మ్ మేకర్స్ ఉత్సహంగా పాల్గొనాలని అన్నారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన (3) ఫోటోలు మరియు తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్ ద్వారా , 10 8 సైజ్ ఫోటోలను పోలీస్ పి ఆర్ ఓ కు అందజేయాలన్నారు. ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్స హికులుమూడనమ్మకాలు,ఇతర సామాజిక రుగ్మతలుఅత్యవసర సమయంలో ,ప్రకృతి వైపరిత్యాల్లో ,ఇతర సందర్భాల్లో, పోలీసుల కీర్తి ప్రతిష్టలను సైబర్ నేరాలు, ఈవ్టీజింగ్,ర్యాగింగ్,మత్తు పదార్థాల సేవనం వాటి అనర్దాలు, లాంటి అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2023 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు) తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది. ఈ నెల 20 వ తారీఖు లోపు జిల్లా పోలీసు కార్యాలయంలోని పి ఆర్ ఓ ఆఫీసు నందు ఇవ్వాల్సి వుంటుందని, జిల్లా స్థాయిలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన, ఫోటోలను, షార్ట్ ఫిల్మ్ లను రాష్టస్టాయికి మరిన్ని వివరాల కోసం 87126 58164 నెంబర్ ద్వారా పీఆర్ఓ సంప్రదించి. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిందిగా ఎస్పీ కిరణ్ ఖరే కోరడం జరిగింది

# పనిచేసిన వారికే పాలకమండలిలో అవకాశం ఇచ్చాం

## స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 14, ( జనం సాక్షి ) :**కాంగ్రెస్ పార్టీ కొరకు పని చేసిన వారికే పాలక మండలి లో అవకాశం ఇచ్చామని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. డివిజన్ కేంద్రంలోని వ్యవ సాయ మార్కెట్ కార్యాలయం ఆవరణలో సోమవారం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా జోలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, వైస్ చైర్మన్ గా నూకల ఐలయ్య తోపాటు పాలకమండలి సభ్యులచే జిల్లా మార్కెటింగ్ అధికారి నరేంద్ర ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై నూతన చైర్మన్ ను, వైస్ చైర్మన్ ను, పాలకమండలి సభ్యులను శాలువాతో పూలమా లతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ నూతన పాలకమండలి మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.పార్టీ కొరకు పని చేసేవారికీ భవిష్యత్ లో మంచిఅవకాశం ఉంటుందని, పాలక మండలి లో కాంగ్రెస్ కొరకు పని చేసిన వారికే అవకాశం ఇచ్చామని అన్నారు.ఇందిరమ్మ కమిటీ ల లో పాత కాంగ్రెస్, నా కొరకు పని చేసిన వారిని కలుపు కుని సమాన అవకాశాలు ఇస్తామని అన్నారు. మన నియోజకవర్గం గత 15 సంవత్సరాలుగా అభీవృద్ధికి నోచుకోలేదని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాకు అత్యం త సన్నిహితుడు కాబట్టి తాను కాంగ్రెస్ పార్టీలోకి పార్టీ లోకి వచ్చాననిఅన్నారు.గ్రూప్ రాజకీయాలు అవసరం లేదని ,గ్రామాలలో పార్టీ కొరకు పని చేసే వారికీ పదవు లు కల్పిస్తానని ,నియోజకవర్గం అభివృద్ధి కొరకు నాకు స్పష్టమైన ఏజెండా ఉందని, సంవత్సరన్న లోపు నియో జకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. తాను కాంగ్రెస్ లోకి రావడం వల్ల నియోజకవర్గం, జిల్లా ప్రాంతం అభివృద్ధిచెందిందని పేరురావాల ని అన్నారు. వ్యవసాయ మార్కెట్ లో ఏదైనా ఇబ్బం దులు అయితే కమిటీ కి తెలియచేయండని, లేదంటే తనకు తెలియపరిస్తే సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ అధికారి నరేంద్ర, స్టేషన్ ఘన్పూర్ మార్కెట్ కార్యదర్శి జన్ను భాస్కర్, మార్కెట్ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, పాలకమండలి సభ్యులు భూక్య సురేష్, మాదిరెడ్డి యశ్వంత్, నీల వెంకటేశ్వర్లు, భాస్కుల కిరణ్, మారపాక వసంత్, మహమ్మద్ ఆయుషా బేగం, ఇల్లందుల బాబు, పేరాల సుధాకర్, మాచర్ల కుమారస్వామి, గోలి శ్రీనివాస్, వెల్మ జాల రాంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, శివుని పెల్లి ప్రత్యేక అధికారి పాపయ్య, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదే వెంకన్న, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుం ట్ల శిరీష్ రెడ్డి, చిల్పూర్ దేవస్థానం మాజీ చైర్మన్ పొట్ల పెల్లి శ్రీధర్ రావు, నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,ఇనుగాల వెంకటేశ్వర్ రెడ్డి,బూర్ల శంకర్, చిల్పూర్ మండల్ అధ్యక్షుడు గద్దమీది సురేష్ కుమార్, రజాక్ యాదవ్,తోట వెంకన్న,నీల గట్టయ్య, అయిత వీరేశం, అజయ్ రెడ్డి, ఫాతి కుమార్, రామకృష్ణ, సుధాకర్,చాడ రాజ్ కుమార్,వెంకటేష్, సింగపురం వెంకటయ్య, తదితరు లు పాల్గొన్నారు.

# ప్రజా వాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 14 (జనం సాక్షి):**ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిశిలించాలన్నారు, జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్ లతో కలిసి కలెక్టర్ ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు.ఏదైనా శాఖ పరమైన సమస్యలు ఉంటే వారికి కావలసిన సమాచారం గైడ్ చేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన మొత్తం 46 దరఖాస్తులు వచ్చాయని, పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి సుబ్బారావు, డిసిఓ వెంకటేశ్వర్లు, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, జడ్పీసీఈవో నర్మద, బీసీ వెల్ఫేర్ అధికారి నర్సింహస్వామి, ఏడి ల్యాండ్ సర్వే నరసింహమూర్తి, డిహెచ్ఓ మరియన్న,డిఎఓ విజయ నిర్మల, ఎల్డిఎం ఎస్ మూర్తి, వెల్ఫేర్ అధికారిని వరలక్ష్మి, డిఎంసిఎస్ క్రిష్ణవేణి, డిఎస్ఓ ప్రేమ్ కుమార్,అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సంబధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# తమ్మడపల్లిలో దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారభం



**బచ్చన్నపేట( జనం సాక్షి)**రైతులు పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకో వాలని జిల్లా సహకార సంఘం అధికారి రాజేందర్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్టర్ వేణుగోపాల్, పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ అన్నారు. సోమవారం బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పిఎసిఎస్ ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. క్వింటాలుకు ఏ గ్రేడ్ ధాన్యం రూ. 2320, బీ గ్రేడ్ ధాన్యం రూ. 2300, సన్న ధాన్యముకు 2800 రేటును నిర్ణయించిందన్నారు.రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యతగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా సీఈవో బాలస్వామి,మాజీ సర్పంచ్ మేకల కవిత రాజు, డైరెక్టర్లు సిద్ధులు, ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసారం శ్రీనివాస్ రెడ్డి, బైరగోని దామోదర్ ,స్థానిక రాజయ్య, బెజాడి నాగరాజు, ఉపేందర్ రెడ్డి ,సిద్ధారెడ్డి శ్రీను , రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేరుశనగ పంటలలో వచ్చు చీడపీడలపై శిక్షణ



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 14 (జనం సాక్షి)** కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు లో సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శనలో భాగంగా యాసంగిలో సాగుచేసే వేరుశనగ పంటలో వచ్చు చీడపీడల పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రాజన్న మాట్లాడుతూ రైతులు నూనె గింజ పంటలలో సుస్థిరత సాధించడానికి సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శనలు భాగంగా నూనె గింజ పంటలను సాగు చేయాలని సూచించారు. తెలంగాణలో సుమారుగా 1.6 నుండి 1.7 లక్షల హెక్టాలలో ఈ నూనె గింజ పంట సాగవుతుందని, ఈ పంటను యాసంగిలోఉత్తర తెలంగాణలో అక్టోబర్ రెండవ పక్షంలోపు, దక్షిణ తెలంగాణలో సెప్టెంబర్ మొదటి పక్షం నుండి నవంబర్ రెండవ పక్షం వరకు విత్తుకోవచ్చునని, ఒక ఎకరానికి 80 కిలోల విత్తనం అవసరం అవుతుందని, అలాగే రైతులు విత్తుకునేటప్పుడు నేల ద్వారా వ్యాపించే తెగుళ్లను అరికట్టడానికి కిలో విత్తనానికి ఒక గ్రాము టెబ్యూకొనసోల్ లేదా మూడు గ్రాముల మ్యాంకోజెబ్ ను విత్తనానిక్ పట్టించాలని సూచించారు. తర్వాత శిక్షణ కార్యక్రమంలో భాగంగా డా. రాజు సస్య రక్షణ శాస్త్రవేత్త విత్తుకునే పద్ధతి, ఎరువుల యాజమాన్యం, కలుపు నివారణ, విత్తన మోతాదు, వివిధ రకాల చీడ పీడలు, వాటి నివారణ చర్యలపై శిక్షణను నిర్వహించారు.అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ సౌమ్య ఆధ్వర్యంలో రైతులందరికీ సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శనలో భాగంగా టీసీజీస్ 1694 అనే విత్తనాన్ని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సాయికిరణ్, గణేష్, శశాంక్ , యంగ్ ప్రొఫెషనల్, హర్ష మరియు సాయి చంద్ మరియు రైతులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ లక్ష్యాలను నూరు శాతం సాధించాలి జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి, అక్టోబర్ 14, (జనం సాక్షి)** సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సి ఎం ఆర్, ఖరీఫ్ దాన్యం కేటాయింపు, మిల్లులు ట్యాగింగ్, మార్కెట్ కమిటీ లైసెన్సులు తదితర అంశాలపై పౌర సరఫరాలు, మార్కెటింగ్, సహకార శాఖ, రైస్ మిల్లర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు సి ఎం ఆర్ లక్ష్యం 77.46 శాతం పూర్తి చేశామని, మిగిలిన లక్ష్యాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఖరీఫ్ సీజన్ కు సంబంధించి సి ఎం ఆర్ ప్రక్రియపై కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు మిల్లర్లు మార్కెట్ కమిటి లైసెన్స్ పొందాలని అన్నారు. మిల్లర్లు కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయడం ద్వారా ధాన్యం సేకరణ, బియ్యం సరఫరా సక్రమంగా జరుగుతుందని ఆయన అన్నారు. సి.ఎం.ఆర్ లక్ష్యాలను సాధించడం చాలా ముఖ్యమని, ప్రభుత్వానికి సహకరించడం ద్వారా రైతుల ప్రయోజనాలను కాపాడగలరని కలెక్టర్ తెలిపారు. సి ఎం ఆర్‌లో పాల్గొనే ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా రెండు వేర్వేరు రిజిస్టర్లను నిర్వహించాలని అన్నారు. ఏ సమయంలోనైనా పరిశీలనకు అందించాలని పేర్కొన్నారు. దాన్యం కొనుగోలు గురించి మాట్లాడుతూ ట్యాగ్ చేయని కొనుగోలు కేంద్రాల నుండి దాన్యం స్వీకరించొద్దని, కేటాయించిన మేరకు మాత్రమే దాన్యం స్వీకరించాలని తెలిపారు. సన్న రకం, దొడ్డు రకంలో జాగ్రత్తలు పాటించాలని, టోకెన్ కేటాయించాలని తెలిపారు. ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేయడానికి తగినంత స్థలంతో పాటు దిగుమతి చేసేందుకు హమాలీలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, మార్కెటింగ్ డిఎం అధికారి వాలియా నాయక్, రైస్ మిల్లర్లు సంగం అధ్యక్షులు రైస్ మిల్లు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల, కోతుల దాడి నుండి ప్రజల్ని రక్షించాలి
## సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా



**జనగామ ప్రతినిధి, అక్టోబర్ 14(జనంసాక్షి ):** జిల్లా కేంద్రంలోని జనగామ పట్టణంలో గుంపులు గుంపులుగా సంచరిస్తు పసి పిల్లలపైన మహిళల పైన వృద్ధుల పైన దాడి చేసి కరుస్తున్న కోతులను కుక్కలను నివారించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించా లని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి – జోగు ప్రకాష్ జనగాం పట్టణ కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కోతులు కుక్కలు నివారించి ప్రజల ప్రాణాలకు రక్షణ కనిపించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ మెమోరాండం ఇచ్చిన అనంతరం పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం అధ్యక్షతన జరిగిన సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అధికారులు పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలకు రక్షణ కరువైందని కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తూ ఇన్నల్లోకి చొరబడి తిను బండారాలను బియ్యం వస్తువులను ఎత్తుకపోతున్నాయని అడ్డగించిన వారిపై దాడి చేస్తున్నాయని అలాగే వీధులలో వ్యాపారం చేసుకునే కూరగాయలు పండ్లబండ్లపై కూడా దాడికి ఎగబడి భయభ్రాంతులను చేస్తున్నాయి అన్నారు. తక్షణం జిల్లా కలెక్టర్ కోతుల కుక్కల నివారణ కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే దశలవారీగా ప్రజలను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చుంచు విజయేందర్, ఎండి అజారుద్దీన్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పల్లెర్ల లలిత, బోట్ల శ్రావణ్, పాము శ్రీకాంత్, పందిళ్ళ కళ్యాణి, సిపిఎం నాయకులు బూడిది ప్రశాంత్, ఎండి మునీర్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 14( జనం సాక్షి)** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్నికేంద్ర బొగ్గు గనుల మంత్రి గంగపురం కిషన్ రెడ్డి సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన కేంద్ర మంత్రి కి ఆలయ కార్యనిర్వహణాధికారి శేషభారతి, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళ వాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దేవాలయ మహా మండపంలో అర్చ కులు, వేదపండితులు కిషన్ రెడ్డి కి మహదాశీర్వచనం నిర్వహించి శేష వస్త్రములు బాహూకరించి ప్రసాదములు అందజేశారు. అనంతరం ఈ.ఓ, సిబ్బంది అమ్మవారి చిత్రపటాన్ని అందచేశారు. ఈ కార్యక్ర మంలో రావు పద్మ, గంట రవికుమార్, డాక్టర్ విజయ చందర్, డాక్టర్ కాళీప్రసాద్, శ్రీమతి కీర్తి రెడ్డి, మర్తినేని ధర్మా రావు, కొండేటి శ్రీధర్, సత్యపాల్ రెడ్డి, ప్రొఫెసర్ వున్నారు.అదేవిధంగా అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తదితరులున్నారు.

## డిసిసి అధ్యక్షునితో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ను సన్మానించినజంగిటివిద్యనాథ్



**బచ్చన్నపేట ( జనం సాక్షి)** కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా సీనియర్ సీనియర్ జంగిటి విద్యనాథ్ .డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తో కలిసి జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్ ను సోమవారం శాలువతో సంబంధించి శుభాకాంక్షలు తెలిపారు ఆయనతోపాటు కొన్నే మాజీ సర్పంచి వేముల వెంకటేష్ గౌడ్ . జ్యోతి భాస్కర్. దిడ్డిగ రమేష్ ఉన్నారు

## ఘనంగా వజ్జ సారన్న జన్మదిన వేడుకలు



కొత్తగూడ అక్టోబర్ 14 జనంసాక్షి :మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య జన్మ దిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేపించారు.తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సైతం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బానోత్ రూప్సింగ్,బోయినేని ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు, కొత్తగూడ టౌన్ ఉపాధ్యక్షులు ఐలయ్య బిక్షపతి వెంకన్న తదితరులు శుభాకాంక్షలు తెలిపారు

## ఝాన్సీ రెడ్డి కోలుకోవాలని పూజలు



**పాలకుర్తి, అక్టోబర్ 14 (జనంసాక్షి)** మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో వేదిక ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకొని ప్రజల మధ్యకు రావాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లావుడియా భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ నాయక్ మాట్లాడుతూ వేదిక ప్రమాదంలో ఝాన్సీ రెడ్డి గాయపడటం బాధాకరమన్నారు. ఝాన్సీ రెడ్డి కోలుకొని పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లావుడియా మల్లు నాయక్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోతు లచ్చిరాం నాయక్, సీనియర్ నాయకులు బానోతు రవీందర్ నాయక్, నాయకులు బానోతు సురేష్ నాయక్, లావుడియా అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుపట్టి కొలువులు కొట్టిన అనూప్



**బెల్లంపల్లి, అక్టోబర్ 14, (జనంసాక్షి )**పట్టుపట్టి కొలువులు కొట్టాడు బెల్లంపల్లి పట్టణానికి చెందిన కుర్రే అనూప్ యాదవ్. కృషి పట్టుదల ఉంటే ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పెద్ద కష్టమేమి కాదని నిరూపించాడు. సింగరేణి మేనేజ్మెంట్ ట్రైనీ ఉద్యోగ నియామక పరీక్షలో అత్యంత పారదర్శకంగా నిర్వహించిన రాత పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ చాటాడు. కేంద్రంలోని ఎంఒఐఎల్ సంస్థల్లో ఉద్యోగ నియామక పరీక్ష రాసి రెండు ఉద్యోగాలోను అర్హత పొందాడు. బెల్లంపల్లి పట్టణంలోని శాఖ గ్రంథా లయంలో ఉన్న పోటీ పరీక్షల పుస్తకాలు ఎంతగానో ఉపయోగప డ్డాయని, ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని, లక్ష్య సాధనతో ముందుకెళ్తే ఏదైనా సాధించవచ్చని అనూప్ యాదవ్ వివరించాడు.

## టియూఎఫ్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్



**మల్హర్, అక్టోబర్ 14(జనంసాక్షి)**తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ముడితనపెల్లి ప్రభాకర్ ను నియమించినట్టు టి యూఎఫ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకంతో టియూఎఫ్ ఫోరం జి ల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు, ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ కు, రాష్ట్ర కమిటీ నాయకులకు జిల్లా నాయకులకు, నాయకురాళ్లకు ఈ సందర్భంగా ప్రభాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఉద్యమ కారులందరిని కలుపుకుని ఉద్యమ కారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల ఉద్యమ కారుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని తెలిపారు.

## ఐజేయూ ఆధ్వర్యంలో వజ్జ సారయ్య జన్మదిన వేడుకలు

**కొత్తగూడ అక్టోబర్ 14 జనంసాక్షి** :మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య 56 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయూ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది.అనంతరం సారయ్య కు యూనియన్ సభ్యులు జన్మదిన హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ విజయ రూప్ సింగ్,మండల ఐ జే యూ అధ్యక్షులు ఎస్. కె.సల్మాన్,జిల్లా నాయకులు జంగాల వినయ్ కుమార్,పరుశురాం,అజ్మీర్,మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్,నాంపల్లి రాజు కుమార్,తాటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## పంట క్షేత్రాలను పరిశీలించిన ఏఈఓ

**బెల్లంపల్లి, అక్టోబర్ 14, (జనంసాక్షి )**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం కుశ్నపల్లి గ్రామంలోని పంట క్షేత్రాలను సోమవారం ఏఈఓ రాంచందర్ పరిశీలించారు. వరిలో ఆకు చుట్టు పురుగు మరియు బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఉన్నందున తగు నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. పత్తిలో తెల్ల దోమ, పచ్చ దోమ మరియు లద్దె పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో రైతులు ఎనగంటి మధుకర్ రెడ్డి, రాపల్లి మొండన్న, పొట్లసిరి సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

## బర్త్ డే వేళ సీతాఫలాలను పంచిన బాలుడు
### చాక్లెట్లు వద్దు..!సీజన్లో దొరికే పండ్లే పంచాలని సందేశం



**భైంసా అక్టోబర్ 14 జనం సాక్షి** బర్తే అంటే పిల్లలు చాక్లెట్లు,కేకులు పంచడం చూస్తాం.. !రాజకీయ నాయకులైతే రక్తదాన శిబిరాలు ,అన్నదానాలు లాంటి కార్యక్రమాలు చేయడం చూస్తాం.అయితే భైంసా పట్టణం నేతాజీ నగర్లో బొల్లిపెల్లి నిషాంత్ (లక్కీ)అనే బాలుడు తన బర్డే వేళ సీజనల్ పండ్లు అయిన సీతాఫలాలను పంచి బర్డే వేళ చాక్లెట్లకు బదులు మి మి బర్డేనెలలలో వచ్చే సీజనల్ పండ్లను పంచితే బెటర్ అని తోటి పిల్లలకు సందేశం ఇచ్చాడు. వినూత్నంగా ఇలా సీతాఫలాలను పంచడం చూసిన జనాలు అబ్బా అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ,మంచి ఆలోచనకు జై కొట్టాల్సిందే అంటున్నారు.

# మైనింగ్ ఏడి పై చర్యలు తీసుకోవాలి

## పొన్నం బుచ్చయ్య

**టేకుమట్ల. అక్టోబర్14(జనంసాక్షి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మైనింగ్ ఏడి పైన చర్యలు తీసుకొవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా మైనింగ్ డిడికి సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం కింద జయశంకర్ భూపాలపల్లి టేకుమట్ల మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన పొన్నం బుచ్చయ్య సమాచారం కోరాగా ఇంతవరకు సమాచారం ఇవ్వలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం అధిక వర్షాలు కురవడంతో కుందనపల్లి గ్రామంలోనీ పంట పొలాలలో ఇసుక మేటలు పెట్టగా వాటిని తీయడం గురించి మైనింగ్ అధికారులకు పొన్నం బుచ్చయ్య అప్పిల్ చేసుకోవడం జరిగింది.కానీ ఏడి మైనింగ్ ప్రొసీడింగ్,వెబిల్స్ గాని నాకు ఇవ్వపోగా నేను సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోరడం జరిగింది.మైనింగ్ ఏడి నాకు తప్పుడు సమాచారం ఇచ్చి మీకే ఇచ్చానని నన్ను మోసం చేసి నాకు నోటీసులు ఇవ్వడం జరిగింది అని పొన్నం బుచ్చయ్య ఆవేదన వ్యక్తం చేశారు . ఆ నోటీసుల ప్రకారం ఉమ్మడి వరంగల్ మైనింగ్ డిడి కి ఈ కాపీలు జతపరుస్తూ ఏడి మైనింగ్ తప్పుడు సమాచారం ఇచ్చినందుకు గాను అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని న్యాయం చేయాలని పొన్నం బుచ్చయ్య కోరారు.



# తెలంగాణ వైన్స్ లో అంతా కృష్ణ మాయా

### వైన్స్ లో కేఫ్ బీర్లు మాయం.. కానీ బెల్ట్ లో ప్రత్యక్షం
### మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తున్న పద్మవ్యూహం
### కన్నెత్తి చూడని ఎక్సైజ్ శాఖ... మర్మం ఏంటో

**మల్హర్, అక్టోబర్ 14(జనంసాక్షి)**మండల కేంద్రమైన తాడిచెర్ల లోని తెలంగాణ వైన్స్ లో అంతా శ్రీకృష్ణ లీలల మాయల తయారయింది. ఈ వైన్స్ దుకాణంలో కొన్ని బ్రాండ్లకు సంబంధించిన బీర్లు కేఫ్ లైట్, స్ట్రాంగ్, రాయల్ స్టాగ్ విస్కీ, ఇంపీరియల్ బ్లూ, ఆఫీసర్ ఛాయిస్ లాంటి బ్రాండ్లను తెలంగాణ వైన్స్ లో నో స్టాక్ గా మద్యం ప్రియులకు చెపుతూ రూ ఇరవై రూపాయల అదనపు ధరలకు బెల్టుషాపులకు విక్రయాలు సాగిస్తున్నారు. బెల్టు నిర్వాహకులు మరో 20 రూపాయలు దండుకుంటూ చేస్తున్నారు వైన్స్ లో దొరకని ఈ స్టాక్ బెల్టులో అమ్ముతూ 40 రూపాయల అదనపు దోపిడీతో ఒక్కో క్వాటర్ బీర్ పై 30 నుండి 40 రూపాయల వరకు మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తున్నారు. బెల్ట్ షాపులతో సిండికేట్ వ్యాపారం చేస్తూ రోజుకు లక్షలు గడుస్తున్న ఇటువైపు ఎక్సైజ్ శాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదని మద్యం ప్రియులు లబోదిబోమంటున్నారు. ఈ దసరా పండుగ సందర్భంగా కేఫ్ స్ట్రాంగ్, లైట్ బీర్లకు భలే గిరాకీ ఉంటుందని గమనించిన వైన్స్ నిర్వాహకులు పద్మవ్యూహం సలహాతో కృష్ణ మాయ తోడవడంతో మద్యం ప్రియుల జేబులు చిల్లుగా మారింది. ఈ బ్రాండ్స్ బీర్లు, విస్కీలను నేరుగా బెల్టు దుకాణాల్లోకి సరఫరా చేస్తూ వైన్స్ లోకి వెళ్లిన మద్యం ప్రియులకు అవి మా వద్ద నో స్టాక్ అంటూ పేర్కొంటున్నారు. కష్టమర్లు గట్టిగా వాదించి అడిగితే అవి కూల్ లేవు ఫ్రిడ్జ్ లో పెట్టలేదు అంటూ బుక ఇస్తున్నారు. పైగా అవి కావాలంటే బెల్టు దుకాణాల్లోకి వెళ్లాలని పేర్కొనడం గమనార్హం. ఆ బ్రాండ్ బీర్లు విస్కీ కావాలంటే తాడిచెర్ల మల్లారం చిన్న తుల్లా తదితర చుట్టుపక్క గ్రామాల్లోని బెల్ట్ షాప్ లో మాత్రం విచ్చలవిడిగా కేఫ్ ఫ్లైట్ ఐబి రాయల్ స్టాగ్ లాంటి బ్రాండ్లు ప్రత్యక్షం అవుతున్నాయి. ఇవి అదనపు ధరలకు బెల్ట్ షాపుల నిర్వాహకులు అమ్ముతూ ఇటు వైన్స్ యజమాని బెల్ట్ షాప్ ల యజమానులు మద్యం ప్రియుల చేబులు గుల్ల చేస్తున్నారు. ఈ వ్యవహారం గత కొద్ది సంవత్సరాలుగా సాగుతున్న ఏ ఒక్క రోజు కూడా ఎక్సైజ్ శాఖ అధికారులు ఈ వైన్స్ దుకాణంపై పర్యవేక్షణ చేయకపోవడం వెనుక మర్మమేంటో అని స్థానిక మద్యం ప్రియులు వాపోతున్నారు. ఇంత పెద్ద ఎత్తున దందా సాగుతున్న తెలంగాణ వైన్స్ పై పర్యవేక్షణ చేస్తూ అన్ని బ్రాండ్ల బీర్లు, విస్కీ లను అమ్మేలా ఎందుకు చూడడం లేదని దీని వెనక కమిషన్ల పద్మవ్యూహం ఏదైనా ఉందా అంటూ మద్యం ప్రియులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారుల బెల్ట్ షాపులకు సరఫరా చేసే బ్రాండ్ లను అరికట్టి అన్ని బ్రాండ్లను వైన్స్ దుకాణంలో అమ్మేలా చర్యలు చేపట్టాలని మద్యం ప్రియులు కోరుతున్నారు.




# డిగ్రీ కాలేజీల నిరవధిక బంద్

**బేల, అక్టోబర్ 14 ( జనం సాక్షి ) :** రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ, పీజీ కళాశాలల పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలనీ కోరుతూ సోమవారం కీర్తన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వరప్రసాద్ రావు మండల కేంద్రంలోని కీర్తన డిగ్రీ కళాశాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత మూడు సంవత్సరల నుండి ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో కళాశాల నిర్వహణ భారంగా మారిందని సిబ్బంది వేతనాలు, అద్దె చెల్లింపులు చేయడం కష్టమైందని పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్నో లక్షల అప్పులు చేయడంతో బయట అప్పులు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని, గత్యంతరం లేక తప్పనిసరి పరిస్థితుల్లో రాష్ట్ర డిగ్రీ, పీజీ కాలేజ్ ల బంద్ పాటించాలనే పిలుపు మేరకు స్థానిక కీర్తన డిగ్రీ కాలేజీను బంద్ చేసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ గెడం ప్రవీణ్, అధ్యాపకులు పుష్ప,ప్రియాంక,సౌందర్య తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను గ్రామ సభలలోనే ఎంపిక చేయాలి

### సిపిఐ (ఎంల్ ) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య



**కొత్తగూడ అక్టోబర్ 14 జనంసాక్షి :**ప్రభుత్వ పథకమైన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తమపార్టీ సొంత పథకం లాగా భావిస్తూ ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను గుట్టుగా తమపార్టీ కార్యకర్తలతో నింపుకోవటం సరికాదని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య విమర్శించారు.ఈరోజు పాకాల కొత్తగూడ పాలడుగు క్రిష్ణ భవన్ లో పార్టీ కార్యకర్తలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం పంచాయతీ స్థాయి కమిటీలు వేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని,గ్రామసభలు జరిపి ఈకమిటీల ఎంపిక చేయాల్సి వుండగా ఎలాంటి నిబంధనలను పాటించకుండా కాంగ్రెస్ పార్టీ స్వంత కమిటీలలాగా వేసుకోవటం విడ్డూరంగా వుందని ఆయన అన్నారు. బీఆరెస్ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడి తాము ప్రజాపాలన సాగిస్తున్నామని గొప్పలు చెప్పుకొంటున్న కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని అన్నారు. కమిటీల ఎంపిక చేయాల్సిన పంచాయతీ కార్యదర్శి మొదలు కలెక్టర్ వరకు అందరినీ పక్కన పెట్టి ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు ఏకపక్షంగా కమిటీలను వేసుకోవటం, దానికి అధికారులతో ఆమోద ముద్ర వేయించుకోవటం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయటమే నన్నారు.పంచాయతీ ఎన్నికలు జరపకుండా స్పెషల్ ఆఫీసర్లను నియమించి స్థానిక సంస్థలపై ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు పెత్తనం చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగం ద్వారా స్థానిక సంస్థలకు లభించిన అధికారాలను, హక్కులను హరించి ఏకపక్షంగా వ్యవహరించటం దేనికి నిదర్శనమో కాంగ్రెస్ పార్టీ సమాదానం చెప్పాలని అన్నారు. ఇందిరమ్మ కమిటీలను స్వంత పార్టీ కార్యకర్తలతో వేసుకొంటున్న కాంగ్రెస్ పార్టీ వారు భవిష్యత్తులో ప్రభుత్వం నుండి వచ్చే ఇందిరమ్మ ఇండ్లను పారదర్శకంగా కేటాయిస్తారంటే ఎవరూ నమ్మరని ఆయన అన్నారు. చట్ట విరుద్ధంగా,ఏకపక్షంగా వేసుకొన్న ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని,షెడ్యూల్ విడుదల చేసి గ్రామ సభల ద్వారా కమిటీలను ఎంపిక చేయాలని ఐలయ్య డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ (ఎంల్ ) న్యూడెమోక్రసీ జిల్లా, సబ్ డివిజన్ నాయకులు బూర్క వెంకటయ్య, ఆగబోయిన నర్సక్క, ఇడంపాక శ్రీశైలం, గజ్జి లింగన్న, యాదగిరి యుగేందర్,బొమ్మగాని వెంకన్న,గట్టి సురేందర్, బూర్క బుచ్చి రాములు, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి పిటిషన్లు త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి :అక్టోబర్,14 (జనంసాక్షి)** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి అన్నారు.సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, ఆర్డిఓ కృష్ణవేణి , జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డిఆర్డిఓ పిడి కౌసల్య దేవి గార్లు పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడమైనది. ప్రజావాణి కి మొత్తం 58 దరఖాస్తులు రాగా, వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ పరిష్కరించ గలిగిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, పరిష్కరించేందుకు వీలుగాని దరఖాస్తులను సంబంధిత దరఖాస్తుదారులకు వివరించి చెప్పే ప్రయత్నం చేయాల్సిందిగా జిల్లా అధికారులకు సూచించారు. ప్రజావాణి వేదికగా భానోత్ వీరన్న, నెక్కోండ మండలం దరఖాస్తుదారుడు ధరణి కరెక్షన్ నిమిత్తం దరఖాస్తు రాగా, పరిష్కరించేందుకు ధరణి ఆపరేటర్ చక్రధరకి పురమాయించగా వారు వెంటనే పరిష్కరించడం జరిగింది. అందుకు దరఖాస్తుదారుడు జిల్లా కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ మొదటి వారం లోగా కాటన్, ప్యాడి కొనుగోలు కేంద్రాల ను ప్రారంభించుట ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రారంభించుటకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గతంలో కంటే ఈ సారి రెండు రకాల ధాన్యాలను కొనుగోలు చేసేందుకు వేరు వేరు కౌంటర్లు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రజావాణిలో వివిధ సమస్యల పై వచ్చిన దరఖాస్తులలో ఎక్కువ మొత్తంగా రెవెన్యూ శాఖ కి సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని, మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువగా వచ్చాయని, వాటిని పరిష్కరించేందుకు సంబంధిత శాఖలకు అదేశించడమైనది. ఎంజీఎం, సి కేయం, ఏనుమాముల మార్కెట్ యార్డులలో ఇంద్ర మహిళా క్యాంటీన్ ఏర్పాటుకి లీడ్ బ్యాంక్ మేనేజర్, జి .యం ఇండస్ట్రీస్, డిఆర్డిఓ పిడి గార్లబ్ సమన్వయంతో మహిళా సంఘాలకు చేయూతనిచ్చేదిశగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఖిలావరంగల్, వరంగల్ తాసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్ , కలెక్టరేట్ సూపరిండెంట్ రమేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, వ్యవసాయ శాఖ అధికారి అనురాధ,మరియు సంబంధిత శాఖల జిల్లా అధికారులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణ చైతన్య రెడ్డి జన్మదిన వేడుకలు

**జనం సాక్షి, చెన్నరావు పేట** బిఆర్ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు కంది కృష్ణ చైతన్య రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో కొసవాడ యూత్,కృష్ణ చైతన్య యువ సైన్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనతో భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవలో ఉంటూ,పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటున్న కృష్ణ చైతన్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణ చైతన్య తల్లిదండ్రులు కంది సుధ-వెంకట్ రెడ్డి,సోదరుడు కంది రవి చైతన్య రెడ్డి,యూత్ సభ్యులు ఉప్పునూతల రాజు,ననుమాస సాయి, రాయరాకుల శ్రీకాంత్,బర్ల రాకేశ్,ఉప్పుల రాజు, ఎదురబోయిన ప్రవీణ్,రాకం యశ్వంత్,ప్రదీప్, గణేష్,తదితరులు పాల్గొన్నారు.

